క్లుప్తంగా

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఘన నివాళి



రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహానికి అంజలి ఘటించిన వీసీ ప్రసాదరెడ్డి, తదితరులు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. న్యాయ కళాశాలలోని రవీంద్రుని విగ్రహానికి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, డీన్‌లు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- ఏయూ డాక్టర్ వీఎస్ కృష్ణా గ్రంథాలయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహానికి గ్రంథాలయాధికారి ఆచార్య వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం



అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్, తదితరులు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఏయూలోని అల్లూరి పాలరాతి విగ్రహానికి వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి చూపిన తెగువ, దేశభక్తి, ఆదివాసీలను సమష్టిగా నడిపించిన నాయకత్వ విధానాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.కిషోర్‌బాబు, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య ఎస్.విజయ్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో స్వతంత్ర అభ్యర్థి ఆదాడ ప్రచారం



ఆరిలోవలో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఆదాడ రమణి

ఆరిలోవ: తూర్పు నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచిన ఆదాడ రమణి మంగళవారం ఆరిలోవ ప్రాంతంలో ప్రచారం చేశారు. సుందరయ్య కాలనీ, టీబీసీ పాయింట్, అంబేద్కర్‌నగర్, శ్రీకాంత్‌నగర్ తదితర ప్రాంతాలలో ఆమె పర్యటించారు. ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు.

నేడూ అందుబాటులో రూ.300 టికెట్లు

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి చందనోత్సవానికి సంబంధించి రూ.300 టికెట్ల విక్రయాలు బుధవారం సాయంత్రం వరకు పొడిగించినట్టు సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి మంగళవారం ప్రకటించారు. ఆన్‌లైన్‌తో పాటు సింహాచలం,నగరంలోని మహారాణిపేట, అక్కయ్యపాలెం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిల్లో, సింహాచలంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో టికెట్లు పొందవచ్చని తెలిపారు.

డెవలప్‌మెంట్ వాచ్

అభివృద్ధి చేసిన ఏఎస్ రాజా సర్కిల్





ఆధునీకరించిన విశాలాక్షినగర్ కూడలి

కూడళ్లు జిగేల్



మిరమిట్లు గొలుపుతున్న ఉషోదయ కూడలిలోని ఫౌంటేన్



ఆధునీకరించిన పెదగదిలి కూడలి

ఎంవీపీ కాలనీ: తూర్పు నియోజకవర్గంలో కూడళ్లకు మహర్దశ కలిగింది. జీవీఎంసీ నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పెద్ద సంఖ్యలో తూర్పులో కూడళ్లను ఆధునీకరించారు. స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా ఆయా కూడళ్లకు ఆధునిక శోభ తెచ్చారు. రూ.36 లక్షలతో ఉషోదయ సర్కిల్‌ను అభివృద్ధి చేశారు. సర్కిల్‌లో ఐలాండ్‌తో పాటు వాటర్ ఫౌంటేన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏఎస్ రాజా సర్కిల్‌ను రూ.1.29 కోట్లతో ఆధునీకరించారు. కూడలి చుట్టూ కాబుల్ స్టోన్ ఫ్లోరింగ్‌తో పాటు మధ్యలో ఫౌంటేన్ నిర్మాణం, ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్‌తో ముస్తాబైంది. 9వ వార్డు పరిధి విశాలాక్షినగర్ కూడలిని రూ.76 లక్షలతో, హనుమంతవాక కూడలిని రూ.51.61 లక్షలతో, పెదగదిలి కూడలిని... లక్షలతో సుందరీకరించారు. ఆయా ప్రాంతాలకు ఈ కూడళ్లు ప్రత్యేక ఆకర్షణతో పాటు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాయి.

అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



15వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎంవీవీ సతీమణి ముళ్లపూడి నాగజ్యోతి, కార్పొరేటర్ శ్రీవిద్య

- 15, 23 వార్డుల్లో ఎంవీవీ సతీమణి నాగజ్యోతి విస్తృత ప్రచారం
- ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటూ విజ్ఞప్తి

మద్దిలపాలెం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ సతీమణి ముళ్లపూడి నాగజ్యోతి అన్నారు. మంగళవారం ఆమె తనయుడు ముళ్లపూడి శరత్‌తో కలిసి 15, 23వ వార్డులో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యతో కలిసి ప్రియదర్శిని కాలనీలో ప్రచారం చేశారు. 23వ వార్డులో కార్పొరేటర్ గుడ్ల విజయసాయితో కలిసి కేఆర్‌ఎం కాలనీలో పర్యటించారు. ప్రచారానికి వచ్చిన ఎంవీవీ కుటుంబ సభ్యులను స్థానికులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ నవరత్నాలను అమలు చేసి రాష్ట్రంలో నవశకానికి నాంది పలికారన్నారు. దేశమంతా ఆంధ్రా వైపు చూసేలా సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ ప్రచారంలో ముళ్లపూడి జ్ఞానీతా, గన్నమనేని పద్మ, మందాడి రాధిక, నందిని, సీతామహాలక్ష్మి, జి.శ్రీదేవి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సునీత, ఇన్‌చార్జులు అప్పారి గిరిబాబు, గుడ్ల సత్యరెడ్డి, మండల అధ్యక్షులు, కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



23వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎంవీవీ సతీమణి నాగజ్యోతి, కార్పొరేటర్ విజయసాయి

పోలింగ్ బూత్‌ల సిద్ధం



తోటగరువు హైస్కూల్‌లో పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల కోసం రాసిన బోర్డులు

ఆరిలోవ: సాధారణ ఎన్నికల కోసం తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 13న జరగనున్న పోలింగ్ కోసం నియోజకవర్గంలో ఎన్నికల సిబ్బంది బృందాలుగా పని చేస్తున్నారు. అవసరమైన బూత్‌ల ఏర్పాటు, వాటిలో సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో ఉన్న బూత్‌లను అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. నియోజకవర్గంలో 282 బూత్‌లు ఉన్నాయి. ఆయా బూత్‌లను ఓటర్లు కోసం సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కొన్నిచోట్ల ప్రైవేట్ పాఠశాలలు, తుపాన్ రక్షిత కేంద్రాలలో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో బూత్‌ల వద్ద బ్లాక్ బోర్డు ఏర్పాటు చేసి బూత్ నంబర్, వాటి బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు పేర్లు, ఫోన్ నంబర్లు రాశారు. ఆయా బూత్‌లలో ఓటర్లు ఏదైనా సమస్య వస్తే వెంటనే బీఎల్‌వో, సూపర్‌వైజర్‌ను సంప్రదించవచ్చు. పలు పోలింగ్ కేంద్రాలలో సీలింగ్ ఫ్యాన్‌లు, కుర్చీలు, టేబుళ్లు ఏర్పాటు చేశారు.

రూ.8 కోట్లతో ఆధునిక కల్యాణ మండపం

ఆరిలోవ: వైఎస్సార్‌సీపీ హయాంలో తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి నిలయంగా మారింది. జీవీఎంసీ అధికారులు కొన్ని రూ.కోట్ల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో భాగంగా 11వ వార్డు బాలాజీనగర్(పాత ఆరిలోవ)లో ఆధునిక కల్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందు కోసం జీవీఎంసీ అధికారులు సుమారు రూ.8 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి. ఇక్కడ గతంలో ఉండే పాత భవనాన్ని పూర్తిగా తొలగించి ఆ స్థానంలో ఆధునిక హంగులతో కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నారు. సుమారు 2,000 చదరపు గజాల స్థలంలో జి ప్లస్ టు నిర్మాణం చేపడుతున్నారు. షెల్లార్‌ను వాహనాల పార్కింగ్ కోసం వినియోగించనున్నారు. గ్రౌండ్, మొదటి అంతస్తులు డైనింగ్ కోసం, రెండో అంతస్తు వేదిక కోసం వినియోగించేలా ప్లాన్ చేశారు. ఈ భవనానికి రెండు లిఫ్టులు ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి సమస్య లేకుండా కల్యాణ మండపం లోపలే విశాలమైన పార్కింగ్ సదుపాయం కల్పించే విధంగా నిర్మాణం చేపడుతున్నారు. ఈ మండపం అందుబాటులోకి వస్తే ఆరిలోవ, తోటగరువు, రవీంద్రనగర్, ఆదర్శనగర్, విశాలాక్షినగర్ ప్రాంతాల ప్రజలకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



బాలాజీనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఆధునిక కల్యాణ మంపడం

పేదల ఆకలి తీర్చే మనసున్న నేత సీఎం జగన్



సభకు హాజరైన శ్రామిక్‌నగర్ వాసులు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ

ఏయూ క్యాంపస్: పేదల ఆకలి తీర్చే మనసున్న మంచి మనిషి మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక పెదవాల్తేరు శ్రామిక్‌నగర్‌వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కలలు సాకారం చేయడం లక్ష్యంగా గత 58 నెలలుగా అలుపెరగకుండా సీఎం పనిచేశారన్నారు. ప్రజా సంక్షేమానికి, అభ్యున్నతికి ఉపయోగపడేలా పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితిలో కూడా ప్రతి కుటుంబానికి వైఎస్ జగన్ బాసటగా నిలిచారన్నారు. ప్రజా ఆరోగ్యం, ఆహారం గురించి పట్టించుకుని ఆర్థికంగా సహాయాన్ని అందించిన విషయం మనం మరువరాదన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కులమతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎంవీవీ కొనియాడారు. ఆచరణ సాధ్యమైన వాగ్దానాలను చేస్తూ, వాటిని శతశాతం ఆచరణలో చూపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల మనసులను ముఖ్యమంత్రి గెలుచుకున్నారని చెప్పారు. టీడీపీ నాయకులు గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. తూర్పు నియోజకవర్గం నుంచి మూడు సార్లు గెలిచిన వెలగపూడి.. తాను చేశానని చెప్పడానికి ఒక్క మంచి కార్యక్రమమైనా ఉందా? అని ఎంవీవీ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం పట్టించుకోని నాయకుడిగా వెలగపూడి నిలుస్తారన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలుస్తూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముప్పల లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు ముప్పల సురేష్, రాష్ట్ర కార్యదర్శి పి.వి.నారాయణ, రవి కిరణ్ రెడ్డి, జి.వి.రామచంద్రరావు, కాలనీ పెద్దలు, మండల ఇన్‌చార్జులు, డైరెక్టర్లు, చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్ ట్రైబల్ సెల్ ఆకస్మిక తనిఖీ

మహారాణిపేట : కేజీహెచ్‌లోని ట్రైబల్ సెల్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా (ఏఎస్ఆర్) వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్ బాషా మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ల రిజిష్టర్లు, బ్లడ్ బ్యాంకు, మందుల పంపిణీ వివరాలు, గిరిజనులకు అందుతున్న పలు సేవలను పరిశీలించారు. అనంతరం డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. రోగుల పరిస్థితిని వారితో వచ్చిన బంధువులకు వివరించాలని వైద్యులకు, సిబ్బందికి తెలిపారు.

పక్కాగా హోం ఓటింగ్ ప్రక్రియ

- ఆర్‌వో, జేసీ కె.మయూర్ అశోక్
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష



హోమ్ ఓటింగ్‌పై నోడల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌వో మయూర్ అశోక్

మహారాణిపేట: విశాఖ తూర్పు నియోజకవర్గంలో మంగళవారం ప్రారంభమైన హోం ఓటింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. హోం ఓటింగ్‌పై నోడల్ అధికారులు, హోం ఓటింగ్ బృందాలు, సెక్టార్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జేసీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోం ఓటింగ్ ప్రక్రియపై అధికారులకు అవగాహన అవసరమన్నారు. హోం ఓటింగ్ బృందాలు అనుసరించాల్సిన విధి విధానాలు, మార్గదర్శకాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఓటింగ్‌లో వయోవృద్ధులు (85 సంవత్సరాలు పైబడినవారు), దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేయనున్నందున సహనంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు సమష్టిగా పని చేయాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు ఒక బాక్సు తీసుకువెళతారని, ఆ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థుల తరఫున ఏజెంట్లు ఉండేందుకు అవకాశం కూడా కల్పించినట్లు ఆర్‌వో వివరించారు. మంగళ, బుధవారాల్లో ఈ హోమ్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని, అందుబాటులో లేని వృద్ధులు, దివ్యాంగులు కోసం గురువారం మరో అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, హోం ఓటింగ్ బృందాలు, సెక్టార్ అధికారులు, వివిధ రాజకీయ పక్షాలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఆత్మీయ పలకరింపు





ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం విశాఖ వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

కులమతాలకు అతీతంగా సంక్షేమం



17వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీ కాలనీ: వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఎన్నికల ప్రచారానికి జన నీరాజనం పలికారు. మంగళవారం 17వ వార్డులో పరిధిలో ఎంవీపీ కాలనీ సెక్టార్-1లో ఎంవీవీ ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అన్నారు. ఈ దిశగా గత ఐదేళ్ల పాలన సాగిందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను జగన్ ప్రభుత్వం వంద శాతం నెరవేర్చిందన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమాన్ని చేరువ చేసిందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అద్భుతమైన సేవలు అందించిన వైఎస్సార్‌సీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య, ప్రేమ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ల ప్రదానం



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న విభాగాధిపతి హరనాథ్

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం విద్యార్థుల ఇంటర్న్‌షిప్ పూర్తయింది. ఈ మేరకు మంగళవారం విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లను విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్ ప్రదానం చేశారు. గ్రీన్ క్లైమేట్ సంస్థలో విద్యార్థులు తమ ఇంటర్న్‌షిప్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవా దృక్పథం, సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. బోధనతో పాటు వ్యవస్థాగతంగా పని చేయడానికి అవసరమైన శిక్షణను అందించేలా ఇంటర్న్‌షిప్‌లను విద్యార్థులకు వివిధ సంస్థలో అందించామన్నారు. తరగతి గదిలో పొందే జ్ఞానంతో పాటు సమాజంతో అనుసంధానంగా పనిచేస్తూ నేర్చుకోవడం మరింత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ విశ్రాంత ఆచార్యులు టి.శోభశ్రీ, గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వం



ఏయూ క్యాంపస్: వైఎస్సార్‌సీపీకి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ జీవీఎంసీ 20వ వార్డులో ప్రచారం చేస్తున్న పలువురు మహిళలు



బీచ్ రోడ్డు: జీవీఎంసీ 22వ వార్డు రేసపువానిపాలెంలో ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్న పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్



బీచ్ రోడ్డు: వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై బీచ్ రోడ్డులో అవగాహన కల్పిస్తున్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రఘురాజు



బీచ్ రోడ్డు: సీఎం జగన్‌తోనే మహిళ సాధికారత సాధ్యమంటూ జీవీఎంసీ 28వ వార్డు రామ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, పల్లా దుర్గారావు, సురేష్



ఆరిలోవ: జీవీఎంసీ 12వ వార్డు దుర్గానగర్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ క్లస్టర్-1 మండల ఉపాధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, అర్జున్, కిశోర్